W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

18-9-2025



## ఎస్పీ ఆఫీసులో జాతీయ జెండా ఆవిష్కరణ

తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

03





05

### ఆరోగ్యకరమైన కుటుంబాల సాధికారత

## సమాజమే ప్రభుత్వ లక్ష్యం

ఆరోగ్యకరమైన కుటుంబా లు, సాధికారత సమాజాల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌ జింగ్, సమాచార పౌరసం బంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి అన్నారు. స్వస్థ నారీ.. సశక్తి పరివార్ కార్యక్రమ అమలుకు పైలెట్ మండలంగా తిరుమలాయపాలెం మండలంలో బుధవారం కార్యక్రమాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ లతో కలిసి తిరుమలాయపాలెం ఏరి యా ఆసుపత్రి వద్ద ప్రారంభించారు.



06

## గుట్టను మింగేస్తున్న మాఫియా గ్యాంగ్.!

జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న అందమైన గుట్టలను మాఫియా గ్యాంగ్ కరగదీస్తున్నారు.. నెంబర్ లేని జెసిపి యంత్రాలు పెట్టి రాత్రి తెల్లవారు సమయాల్లో ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్న దారుణ పరిస్థితి నెలకొంది..

# సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

## వ్యవసాయ అభివృద్ధికి పెద్దపీట

- మంత్రి తుమ్మల నాగేశ్వరావు
- ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



రైతు సంక్షేమానికి కేరాఫ్‌గా తెలంగాణ నిలుస్తుందని ప్రజా పాలనలో ప్రజల ఆకాంక్షలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే కుల గణన కార్యక్రమం చేపట్టడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ప్రజలకు తన సందేశాన్ని అందించారు. ప్రజా పాలన దినోత్సవం తెలంగాణ చరిత్రలో గర్వకారణమైన రోజు అని పేర్కొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా





## 15వ పటాలంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**సత్తుపల్లి, సెప్టెంబర్17: మహా:** మండల పరిధిలోని గంగారం గ్రామంలో 15వ ప్రత్యేక పోలీస్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాలపు కమాండెంట్ ఎన్.పెద్దబాబు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్,భారతదేశ సైనిక పోరాట కృషితో నిజాం పాలనలో మగ్గుతున్న హైదరాబాద్ సంస్థానాన్ని1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనం చేశారని,వారి కృషికి చిహ్నంగా సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు.



**అశ్వాపురం,మహా:** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన తహశీల్దార్ మణిధర్, సిబ్బంది.



# ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాయం

## జాతీయ జెండా ఆవిష్కరణ..

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ స్వేచ్ఛా పోరాటం స్ఫూర్తితోనే రాష్ట్రం ఏర్పడిందని, ప్రజల త్యాగాలతో సాధించిన తెలంగాణలో పాలన పారదర్శకంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వమే భూసంస్కరణల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు లబ్ధి చేకూర్చిందని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలందరికీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, మైనారిటీ అధ్యక్షులు రహీం భాషా, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబుతో పాటు మండల, పట్టణ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం అమలు కావడం లేదు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** భద్రాద్రి, ఖమ్మం జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని సమాచార హక్కు సంరక్షణ చట్టం రాష్ట్ర కోఆర్డినేటర్ మొహమ్మద్ రియాజ్ అన్నారు. సమాచారం కొరకు దరఖాస్తు పెట్టిన వెంటనే 30 రోజుల్లో అట్టి సమాచారాన్ని ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ బుధవారం హైదరాబాదులోని సమాచార భవన్లో కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని రియాజ్ పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అందుబాటులో ఫోన్ నెంబర్లు కూడా పెట్టాలని కమిషనర్ రికి చెప్పడం జరిగిందని తెలిపారు. ఏ సమాచార దరఖాస్తు అయిన నెలకు ఇవ్వాలని నిబంధనలో ఉన్న ప్రభుత్వ అధికారులు ఆ నిబంధనలను పట్టించు కోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు సంవత్సరాలు గడిచిన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చూపిస్తున్న అధికారులపై కఠినంగా వ్యవహరించే విధంగా చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు సంరక్షణ చట్టం రాష్ట్ర కోఆర్డినేటర్ మొహమ్మద్ రియాజ్ అన్నారు.

# సంక్షేమానికి చిరునామా కాంగ్రెస్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** ప్రైవేట్ ఆస్పత్రులలో పలు వ్యాధులతో చికిత్స పొందిన 12 మంది లబ్ధిదారులకు 3 లక్షల 58వేల రూపాయిల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, పెద్దబాబు, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని పలు ఆసుపత్రులలో చికిత్స పొందిన వారికి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి విలైనంత త్వరగా సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందేలా చేశారని వివరించారు. అంతేకాక అనునిత్యం కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సంక్షేమ పథకాలు అందించడంలో



ఆయన చేస్తున్న కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఎంతో మంది సకాలంలో చికిత్స పొందలేక ప్రైవేట్ ఆస్పత్రిలలో అప్పులు చేసి ఖర్చు పెట్టుకున్న బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మగుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, ఆర్టీఏ బోర్డు సభ్యులు జోషి, సుజాతనగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, కేకే శ్రీను, జానీ భాయ్, తలుగు అనిల్, కున్సోత్ కిషన్, సుందర్ లాల్ కోరి, పూనెం శ్రీను, ఐవైసి నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శి గులాం మతిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్జిబిషన్లో నిబంధనలు ఉండాలి

## లేకుంటే ఆందోళన బాట పడతాం .. బీఆర్ఎస్ నేత కొట్టి వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాల నందు త్వరలో ప్రారంభం కానున్న ఎగ్జిబిషన్ సెట్ నిర్వహణ యాజమాన్యం నిబంధనలు పాటించాలని లక్ష్మీదేవిపల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్లో ఎమర్జెన్సీ ఎగ్జిట్(ఫైర్) ఏర్పాటు చేయాలన్నారు. జాయింట్వెల్ కొలంబస్ ద్వారా ఎవరైనా ప్రమాదవశాత్తు గాయపడిన లేదా ప్రాణనష్టంలాటివి సంభవిస్తే దానికి సంబంధించి ఇన్సూరెన్స్ క్లైమ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎగ్జిబిషన్ ఎంట్రీ టికెట్ 50 రూపాయలకు మించరాదన్నారు. ఎగ్జిబిషన్ సెంటర్లో జూదం లాంటి ఆటలను నిర్వహించకూడదన్నారు. కాలేజీ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని లక్ష్మీదేవిపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. లేకుంటే ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో మాజీ సర్పంచులు కోరెం చంద్రశేఖర్, తాడూరి రజాక్, మైనార్టీ అధ్యక్షులు ఇగ్బాల్, మాజీ వార్డు సభ్యులు బానోత్ శ్రీకాంత్ నాయక్, పోదిలి వెంకటాచలం, ఎర్రబడి శ్రీను, గౌని సురేష్, తంబల శీను, నరేందర్, కోటా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ఎస్పీ ఆఫీసులో జాతీయ జెండా ఆవిష్కరణ




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యువత చెడు మార్గంలో పయనించకుండా చదువులపై దృష్టి పెట్టి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కార్యాలయ ఏవో మంజ్యా నాయక్, ఇతర పోలీస్ అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య శాఖలో కాళీ పోస్టులను భర్తీ చేయాలి

- గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలి
- ప్రైవేట్ హాస్పిటల్ దోపిడీని అరికట్టాలి
- ఇల్లందులో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలి
- ముకుందాపురంలో నూతన ప్రాథమిక వైద్య కేంద్రంను ఏర్పాటు చేయాలి




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** వైద్య శాఖలో కాళీ పోస్టులను భర్తీకి చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ప్రైవేట్ హాస్పిటల్ దోపిడీని అరికట్టాలని ఇల్లందులో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలని ముకుందాపురంలో నూతన ప్రాథమిక వైద్య కేంద్రాన్ని నెలకొల్పాలని ప్రగతిశీల యువజన సంఘం డిమాండ్ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వైద్య రంగంలో ఉన్న సమస్యలని వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమానికి ప్రగతిశీల యువజన సంఘం కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు చింత నరసింహారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి లు పర్సిక రవి, నోముల భానుచందర్ లు మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లాలో ఖాళీగా ఉన్న డాక్టర్, నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, పార్మాసిస్ట్ ఉద్యోగాలని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సీజనల్ వ్యాధులను నివారించాలని ప్రైవేట్ హాస్పిటల్ దోపిడీని అరికట్టాలని గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ముకుందాపురంలో నూతన పీహెచ్సీని ఏర్పాటు చేయాలని ఇల్లందులో వంద పడకల ఆసుపత్రిని వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఇల్లందుకు ఒక మెడికల్ కాలేజీని నిర్మించాలని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రంను జిల్లా సూపరిడెంట్ కి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి మోతిలాల్, రావూరి ఉపేందర్, తాటి రమేష్, బానోత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణతోనే ఉపాధి అవకాశాలు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** శిక్షణతోనే ఉపాధి అవకాశాలు లభిస్తాయని తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలను పోషించుకోవాలని సింగరేణి డిజిఎం(పర్సనల్) కేసా నారాయణరావు అన్నారు. సింగరేణి సేవాసమితి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరంలో ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్, టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్ మొదలగు వృత్తి శిక్షణలు పూర్తి చేసిన మహిళలకు బుధవారం సింగరేణి ఉన్నత పాఠశాలలో పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డిజిఎం(పర్సనల్) కేసా నారాయణరావు పాల్గొని ప్రసంగించారు. సింగరేణి సంస్థ సామాజిక భాధ్యతగా సింగరేణి గృహిణులతో పాటు పరిసర ప్రాంత నిరుద్యోగ మహిళలు కూడా ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో కంపెనీ వ్యాప్తంగా సింగరేణి సేవా సమితి ద్వారా ఎన్నోవృత్తి విద్యాకోర్స్ లను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ వృత్తి శిక్షణా కోర్సులు నేర్చుకున్న మహిళలు తాము నేర్చుకున్న వృత్తి శిక్షణా ద్వారా స్వయం ఉపాధి యూనిట్లను నెలకొల్పుకొని తమతో పాటు మరికొందరికి జీవనోపాధి కల్పించాలని తెలిపారు. కోర్సులు నేర్చుకొని పరీక్షలో ఉత్తీర్ణులైన వారు "ఖాదీ గ్రామోద్ మహావిద్యాలయ"వారి తరపునుంచి లభించే ధ్రువీకరణ పత్రము ప్రయోజనంతో దాదాపు అన్ని బ్యాంకుల ద్వారా రుణం పొందవచ్చని తద్వారా తమ స్వావలంబన కోసం చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పరచుకొని ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణలో డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు, సింగరేణి సేవా సమితి కొ-ఆర్డినేటర్(హైదరాబాద్)డి.శివ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ కే.ఉదయ్ కుమార్, డివై.ఎఫ్ఎం సిహెచ్.దినేష్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, సేవా కొ-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవా కొ-ఆర్డినేటర్స్ మునీల, సుజాత, బిందు, స్వర్ణ లత, యాకుబీ, దీప, కోర్సు అధ్యాపకులు, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**టేకులపల్లి – మహా :** ప్రపంచపు తొలి వాస్తు శిల్పి సృష్టికర్తగా పేరొందిన విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.. విశ్వకర్మ భగవాన్ జయంతిని విశ్వబ్రాహ్మణులు భక్తిశ్రద్ధలతో నిర్వహించి,విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని, కమ్మరి, వడ్ల, స్వర్ణకార, శిల్ప, కంచరి వంటి వివిధ వృత్తులను సృష్టించి సమాజానికి అవసరమైన వస్తువులను తయారు చేసుకునేందుకు ఆయన చేసిన సేవల పట్ల విశ్వకర్మ జయంతిని నిర్వహించనున్నట్లు విశ్వబ్రాహ్మణులు తెలిపారు. టేకులపల్లి విశ్వబ్రాహ్మణులు తౌడోజు బిక్షమయ్య, ధర్మపురి శ్రీనివాసచారి, పర్వతపు ఉపేంద్ర చారి ,బొడ్డుపల్లి బ్రహ్మాచారి, కట్టుకోజ్వాల సురేష్ , ఉరిమెళ్ళ యాదచారి, వజ్రాల పరిపూర్ణ చారి, చంద్రగిరి రాధాకృష్ణ పాల్గొన్నారు.



## నారమణులకు ప్రత్యేక ఆరోగ్య వైద్య శిబిరం

**కామేపల్లి, మహా:** మండలకేంద్రంలోనిప్రభుత్వ వైద్యశాల యందు 18 నుండి 26 వరకుజరుగు స్వస్తి నారి స్వశక్తి పరివార్ కార్యక్రమము ప్రారంభించనున్నట్లు వైద్యాధికారి మీడియాకు బుధవారం శిరీష తెలిపారు. ప్రత్యేక వైద్య శిబిరం ద్వారా మహిళలు మరియు 18 సంవత్సరాల వయసు వరకు ఉన్న బాలికలకు ఆరోగ్య సేవలు అందిస్తాం అన్నారు, ఒక ఇంటిలో మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబాన్ని మొత్తం ఆరోగ్యవంతమైన కుటుంబం గా ఏర్పాటు చేసుకునే అవకాశం ఉండునని సూచించారు,ఆరు రోజుల పాటు 18న దంత పరీక్ష,19న ఎముకలు 20న కళ్ళు, 22న గర్భిణీస్త్రీలు గైనాకాలజీ 24నఇతర జబ్బులు, 26న చిన్నపిల్లలకు జబ్బులకు ప్రత్యేకమైన వైద్యులు అందుబాటులో ఉండి ప్రతిరోజు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందితెలిపారు, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు.

## బయ్యారంలో రెండు విప్లవ పార్టీల విలీన సభ



**కామేపల్లి సెప్టెంబర్, 17 మహా:** మండల కేంద్రంలోని గల తాళ్ల గూడెం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ జరిపారు అనంతరం కామేపల్లి. కారేపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి భూక్య శివ నాయక్ మాట్లాడుతూభారతదేశంలో అనేక అసమానతలు కొనసాగుతున్నాయి ముఖ్యంగా ఆకలి. పేదరికం. నిరుద్యోగ తాండ విస్తూ దేశంలో 140 కోట్లకు పైగా ప్రజలు జీవిస్తున్నారు భారతదేశం లో ఇంకా బతుకులు మారలేదన్నారు,భారతదేశం లో నూటికి 70 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తువారిబతుకులు అధ్వానంగా మరిందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట నక్సల్బరీ శ్రీకాకుళం గోదారిలోయ ప్రతిఘటన పోరాటాలు భూమి బుద్ధి విముక్తికై సాగిన స్ఫూర్తితో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో గోదారిలోయ పరివాహక ప్రాంతాల్లో విప్లవ పోరాటం ముందుకు తీసుకోని వెళ్లాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది అన్నారు, 24-09-2025 బుధవారం కామ్రేడ్ ఎస్కే ముత్తర్ పాషా పాషా నగర్ క్రీడా మైదానం, గాంధీ సెంటర్ బయ్యారం జరుగు విలీనం సభకు ప్రజలు భాగస్వామ్యం వాహించి ప్రజలను సమీకరించి ప్రతి విప్లవకారులు ఐక్యం కావలసిన అవసరం ఉన్నిప్లవ సంస్థల విలీన సభలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు విప్లవ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు జరుపల రామ్ సింగ్. సుంకరి బుచ్చయ్య. దంతాల నారాయణ. అజ్మీరా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**బోనకల్ మహా:** 17 సెప్టెంబర్ 2025 తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం రావినూతల గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ముదుంగా రైతు వేదిక నందు,తరువాత గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ప్రత్యేక అధికారి వసంత్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయులను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు వెంకటేశ్వర్లు, మరియు రావినూతల గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, అధికారులు, గ్రామీణ వైద్యులు,యువత,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

**వ్యవసాయ అభివృద్ధికి పెద్దపీట.. మంత్రి తుమ్మల నాగేశ్వరావు.. ఘనంగా ప్రజాపాలన దినోత్సవం**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** రైతు సంక్షేమానికి కేరాఫ్ గా తెలంగాణ నిలుస్తుందని ప్రజా పాలనలో ప్రజల ఆకాంక్షలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే కుల గణన కార్యక్రమం చేపట్టడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ప్రజలకు తన సందేశాన్ని అందించారు. ప్రజా పాలన దినోత్సవం తెలంగాణ చరిత్రలో గర్వకారణమైన రోజు అని పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాదు సంస్థానం భారతదేశంలో కలిసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేస్తుందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులు, ప్రజా పోరాట యోధుల త్యాగం వల్లే నేడు ప్రజాస్వామ్య విలువలు స్థిరపడ్డాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజలే పాలకులు, ప్రజలే అధిపతులు అనే స్ఫూర్తిని ఈ రోజు అందరికీ గుర్తు చేస్తుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు, ఐటీ, ఉపాధి, సంక్షేమ రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో ప్రజల హక్కులు కాపాడబడుతున్నాయని, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాల ద్వారా రైతు సంక్షేమానికి తెలంగాణ కేరాఫ్‌గా నిలిచిందని పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సీతారామ ప్రాజెక్ట్‌తో నీటి కల నెరవేరిందని, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ స్థాపనతో జిల్లాకు ఖ్యాతి తెచ్చిందని, భద్రాచలానికి రాకపోకల సౌకర్యం కల్పించేలా రైల్వే లైన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, రింగ్ రోడ్, బైపాస్ రోడ్, నేషనల్ హైవే పనులు కూడా ప్రగతిలో ఉన్నాయని వివరించారు. సింగరేణి సంస్థను బలోపేతం చేయడం, భవిష్యత్‌లో థర్మల్ సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. తరువాత ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భగవాన్ విరాట్ విశ్వకర్మ గారు విశ్వశిల్పి, దేవశిల్పి, ఆకాశానికి, భూమికి, దేవాలయాలకు, రథాలకు, ఆయుధాలకు రూపకర్తగా నిలిచారని వివరించారు. దేవతలకు కావలసిన నిర్మాణాలు, నగరాలు, ఆభరణాలు, శిల్పకళా నిర్మాణాలు అన్నీ విశ్వకర్మ సృష్టి ఫలితమని ఆయన అన్నారు. విశ్వకర్మ ఆవిష్కరణలు, శిల్పకళ, శ్రమ విలువను గుర్తిస్తూ ఆయనను అద్వబ్రహ్మగా పూజిస్తున్నామని తెలిపారు. బడుగు బలహీన వర్గాలు, కూలీలు, శ్రమజీవులు, చేతివృత్తిదారుల ప్రతిభ, కృషి వల్లే సమాజం ముందుకు సాగుతుందని తెలిపారు. వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. బీసీల కుల గణన కూడా ఈ వర్గాలకు గౌరవప్రదమైన స్థానం కల్పించడానికి చేపట్టిన ఒక చారిత్రక అడుగు అని తెలిపారు. ఈ కుల గణనను అందరూ సమర్పించి అక్కడకు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దీనికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సంక్షేమ పథకాలు ప్రతి వర్గానికి చేరేలా చూడటం మనందరి బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా జిల్లాకు విచ్చేసిన మంత్రి తుమ్మలకి ఇల్లందు క్రాస్ రోడ్ లో గల సింగరేణి గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పూలమొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐ డి ఓ సి కార్యాలయం లో జాతీయ పతాక ఆవిష్కరణ లో కార్యక్రమానికి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, బీసీ సంఘం నాయకులు వెంకటాచారి, వారాధి సత్యనారాయణ, బసవపాత్రుని తిరుపతి, వారాధి రామాచారి, బి.సాంబయ్య, ఎస్.కృష్ణమాచారి, కూరపాటి లింగాచారి, పొడిచేటి వెంకటాచారి పాల్గొన్నారు.

## వ్యవసాయ శాస్త్రవేత్తల క్షేత్ర సందర్శన

**అశ్వాపురం.మహా:** ఈరోజు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం డాక్టర్ టి భరత్ సేద్య విభాగం శాస్త్రవేత్త, డాక్టర్ ఎం శరత్, విస్తరణ శాస్త్రవేత్త, బి శివ, ఉద్యాన శాస్త్రవేత్త మరియు మండల వ్యవసాయ అధికారి చటర్జీ అశ్వాపురం మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాలను గమనించడం జరిగింది అందులో భాగంగా గోపాలపురం గ్రామంలోని మిరప, టమాట, వరి, పత్తి పంటలలో పలు సమస్యలను గుర్తించి రైతులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే టమాటాలో ముఖ్యంగా ఇప్పుడు వర్షాకాలంలో తరచుగా వర్షాలు కురుస్తున్న తరుణంలో ఎండు తెగులు గమనించడం జరిగింది. రైతులు ముందు జాగ్రత్తగా మొక్క మొదల్లలో వేర్లు మొత్తం తడిచేలా బ్లూ కాపర్ అనే మందును మూడు గ్రాములు లీటర్ ని కలిపి మొక్క మొదలలో మొక్క వేర్లు మొత్తం తడిచేలా పోయడం చేయాలి దాంతోపాటు వీలైతే గనక ట్రైకోడెర్మా, సుడోమోనాస్ అనే జీవన ఎరువులు కూడా డ్రిప్పు ద్వారా గాని లేకుంటే డైరెక్ట్ గా మొక్క మొదలులో వాడితే కనుక ఇలాంటి శిలింద్రలను చాలావరకు నివారణ చేసుకోవచ్చు. ఇదే విధముగా ఈ తరుణంలో మిరపలో కూడా ఎండు తెగులు వచ్చే ఆస్కారం ఉన్నందువల్ల రైతు సోదరులు ముందు జాగ్రత్తగా శిలింద్ర నాశిని లేదా జీవన ఎరువులను మొక్క మొదల్లలో వేర్లు బాగా మొత్తం తడిచేల చేసుకుంటే గనుక శిలీంద్రాల ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారించుకోవచ్చు. వరిలో బ్యాక్టీరియా ఎండు తెగులను గమనించడం జరిగినది.



# ఆరోగ్యకరమైన కుటుంబాల సాధికారత సమాజమే ప్రభుత్వ లక్ష్యం

## సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**తిరుమలాయపాలెం,మహా:** ఆరోగ్యకరమైన కుటుంబా లు, సాధికారత సమాజాల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వస్థ నారీ.. సశక్తి పరివార్ కార్యక్రమ అమలుకు పైలెట్ మండలంగా తిరుమలాయపాలెం మండలంలో బుధవారం కార్యక్రమాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ లతో కలిసి తిరుమలాయపాలెం ఏరియా ఆసుపత్రి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఈ రెండు రంగాలకు పుష్కలంగా నిధులు వెచ్చించి, పేదవారిప్రభుత్వం ఆడబిడ్డలకు అన్ని విధాలుగా అండదండలు అందిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఆడబిడ్డలకు ఎటువంటి ఇబ్బంది, బాధలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వైద్యాధికారులు, సిబ్బంది దేవుళ్ళతో సమానమని, భగవంతుని రూపమని, రోగులకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలు అందించాలన్నారు. పేదవారికి, ధనికులతోపాటు మెరుగైన వైద్య సేవలు అందాలన్నారు. తిరుమలాయపాలెం ఏరియా ఆసుఅత్రి 30 పడకల నుండి 50 పడకల కు అప్ గ్రేడ్ అయిందన్నారు. ఆసుపత్రిలో క్రొత్త స్కానింగ్, ఎక్స్-రే మిషన్లు, డెంటల్ చెయిర్ నెలాఖరుకు ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి తెలిపారు. మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు చేపట్టిన ఈ కార్యక్రమం 15 రోజుల కార్యక్రమంలా కాకుండా చిత్తశుద్ధి తో చేపట్టాలని మంత్రి అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. ఇట్టి కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపడతారని అన్నారు. ఆశాలకి లక్ష్యాలను ఇచ్చి, ప్రతి ఒక్క మహిళ, పిల్లలు పరీక్షలు చేయించుకొనేలా చైతన్యం తేవాలన్నారు. వ్యాధులు



రాకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జీవనశైలి వ్యాధులు పూర్తిగా ముదిరేదాక తెలియదని, సమస్యలు ఉన్నా లేకున్నా పరీక్షల ద్వారా తెలుస్తుందని అన్నారు. స్పెషలిస్ట్ డాక్టర్లతో క్యాంపులు నిర్వహిస్తారని, ఉచిత పరీక్షలు, చికిత్స తో పాటు ఫాలో అప్ చేస్తారని, ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, బుధవారం నుండి ప్రారంభం అయ్యే స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పోషణమాసం 2025 కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. మంత్రి, మండలానికి చెందిన 21 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు మంత్రి, ఏరియా ఆసుపత్రి తనిఖీ చేశారు. ఫార్మసీ, ఏఎన్సి ఓపి, మెడికల్ ఓపి, క్యాజువాలిటి విభాగాలను సందర్శించి, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మంత్రి ఆసుపత్రి లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవనంలో లీకేజుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో కావాల్సిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని సదుపాయాల కల్పన చేయనున్నట్లు, మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం కల్గించాలన్నారు. మంత్రి పర్యటన లో 1 కోటి 50 లక్షలతో చేపట్టనున్న తిరుమలాయపాలెం- ముల్కలపల్లి హై లెవల్ బ్రిడ్జి అప్రోచ్ మరమ్మత్తు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. చందు నాయక్, వైద్యాధికారులు డా. కృపా ఉష్శ్రీ, డా. శ్రీనివాసరావు, డా. వైదేహి, డాక్టర్ బి వసుంధర జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ బీరోలు సొసైటీ అధ్యక్షులు రామ సహాయం నరేష్ రెడ్డి ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వనవాసం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడ మంగీలాల్ మండల కాంగ్రెస్ నాయకులు మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి పోట్ల కిరణ్ రామ సహాయం అరవింద్ రెడ్డి లంజపల్లి శ్రీనివాస్ తాటికొండ కిరణ్ కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ జాల కిరణ్ ఇస్లావత్ ఎంటెక్ రవి గుగ్గిళ్ళ అంబేద్కర్ గుగులోత్ సురేష్ భానోత్ బాలాజీ గూగులోత్ వీరన్న చీమ లక్ష్మయ్య గోళ్ళ లింగయ్య నల్లబెల్లి లింగన్న పాల్గొన్నారు.

## పోషణ్ భీ-పాడాయ్ భీ శిక్షణ కార్యక్రమం

**అశ్వాపురం.మహా:** బూర్గంపాడు ప్రాజెక్టు అశ్వాపురం మండలం అంగన్వాడీ టీచర్స్ కి కేంద్ర ప్రభుత్వం ద్వారా పోషణ్ భీ-పాడాయ్ భీ శిక్షణ కార్యక్రమం 15/9/ 2025 నుండి 17/9 /2025 వరకు నిర్వహించటం జరిగింది.అలాగే పోషణ మాసం ప్రోగ్రామ్ కూడా రోజువారి ఈరోజు నుండి 17/9 /2025 నుండి 16/ 10/ 2025 వరకు రోజు వారి కార్యక్రమాలు అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించుట జరుగును, శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ఈరోజు పోషణ మాసం ప్రోగ్రాం కూడా 17 /9/25న లాంచానంగా ప్రోగ్రాం ప్రారంభించడమైనది ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ బూర్గంపాడు సిడిపిఓ మేడం రేవతి గారు సూపర్వైజర్స్ ధనలక్ష్మి సావిత్రి గారు పోషణ అభియాన్ బీసీ శంకర్ గారు అంగన్వాడీ టీచర్స్ నిర్వహించడం జరిగింది.



## బీజేపీ కార్యశాల సేవ పక్వడ

**తల్లాడ, మహా:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు,ఆదేశాల మేరకు తల్లాడ మండల అధ్యక్షులు ఈరోజు మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ,జన్మదిన పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవ పక్వాడ అను నినాదంతో సేవే లక్ష్యంగా వివిధ సేవ కార్యక్రమాలను నిర్దేశించడం జరిగింది. కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చల్లా నాగులు జిల్లా కౌన్సిల్ నెంబర్ గాదె కృష్ణారావు ప్రధానకార్యదర్శులు రాయల్ రమేష్ పెరిక కిరణ్ , కన్వీనర్ చల్లా నరేష్ ఉపాధ్యక్షులు గొల్లమందల నరేష్ , మండల కోశాధికారి ఉద్దనపూడి శ్రీనివాసరావు మండలకార్యదర్శి తమ్మిశెట్టి కృష్ణ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావు ఓ బి సి మోర్చా సమ్మెట రాంబాబు కో కన్వీనర్ నరసింహారావు మాజీ ఉపాధ్యక్షులు సంగీతం సాయి చందు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## రెచ్చిపోతున్న మట్టి మాఫియా...

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలంలో ఇష్టానుసారంగా రెచ్చిపోతున్న మట్టి మాఫియా గ్రామాలలో నిరుపేదలైన వారికి ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు రావడంతో ఇదే అదునుగా ట్రాక్టర్ మట్టి 300 నుంచి 400 రూపాయల అధిక ధరలకు అమ్ముకుంటూ కొండలను గుట్టలను వదలని వైనం సామాన్యులకు మట్టి అవసరం అనే సాకుతో అధిక ధరలకు అమ్ముతున్న మట్టి మాఫియా గాళ్లను అదుపు చేసి మండల సంబంధిత అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు



# వెంకటి కుటుంబానికి ఆర్థిక సహాయం

**జూలూరుపాడు, సెప్టెంబర్ 17, (మహా):** వెంగన్నపాలెం గ్రామానికి చెందిన పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు కంచపోగు వెంకటి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా మండలానికి చెందిన బిజెపి నాయకులు, చిలుకూరి రమేష్, మాదినేని సతీష్, నున్న రమేషు లు సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికుడు వెంకటి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు అనారోగ్యంతో కానీ, ప్రమాదంలో కాని మరణించినప్పుడు వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ప్రధానమంత్రి పేద ప్రజల కోసం సురక్ష యోజన, జీవనజ్యోతి పథకాలను ప్రవేశపెట్టి తద్వారా దేశంలో ఎంతోమంది పేద ప్రజలను భీమ రుణం ద్వారా ఆదుకుంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న పథకాల గురించి తెలుసుకొని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. అదే విధంగా తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.





# గుట్టను మింగేస్తున్న మాఫియా గ్యాంగ్...!

## నెంబర్ లేని జెసిబి యంత్రాలతో తవ్వకాలు

- తెల్లవారుజామున యదేచ్చగా మట్టి తరలింపు
- గుట్టపై ఉన్న చెట్ల నరికి వేత.. పునాదిరాయి వెలికితీత
- చోద్యం చూస్తున్న మైనింగ్ రెవెన్యూ శాఖలు

జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న అందమైన గుట్టలను మాఫియా గ్యాంగ్ కరగదీస్తున్నారు.. నెంబర్ లేని జెసిపి యంత్రాలు పెట్టి రాత్రి తెల్లవారు సమయాల్లో ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్న దారుణ పరిస్థితి నెలకొంది.. ఈ వ్యవహారం గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న పట్టించుకునే దిక్కులేదు..ఇంత జరుగుతున్న సంబంధిత శాఖల అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంపై పలు అనుమానాలకు తావిస్తోంది..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మహా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్న గుట్టలు కనుమరుగవుతున్నాయి. యేళ్లతరబడి ప్రకృతి సంపదగా నిలిచిన గుట్టలు, కొండలు రాత్రికి రాత్రే కరిగిపోతున్న పరిస్థితి నెలకొంది. మొరం మాఫియా, రియల్ ఎస్టే ట్ వ్యాపారుల కనుసన్నల్లో ఈ దందా కొనసాగుతుంది. దీని వెనక కొందరు మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నట్లుగా ప్రచారం లేకపోలేదు. అభివృద్ధి పనుల పేరిట ముసుగు కప్పి మొరం దందాకు దర్జాగా తెరలేపుతున్నారు. ప్రకృతి సంపద హరించుకుపోతున్నా.. ప్రశ్నించాల్సిన అధికారులు, అడ్డుకోవాల్సిన యంత్రాంగం చోద్యం చూస్తోంది. అధికారుల కనుసన్నల్లోనే బహిరంగంగా గుట్టలను తువ్వేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ పక్కన ఉన్న బోడ గుట్టను మాత్రం మాఫియా ముఠా దారుణంగా వలిచేస్తున్న పరిస్థితి నెలకొంది. నెంబర్ లేని జెసిబిలను పెట్టి రాత్రి తెల్లవారుజామున వేళల్లో ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపుతూ మట్టిని పునాదిరాయిని ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ దోచుకుంటున్నారు. ఈ దందా నెలల తరబడి జరుగుతున్న పట్టించుకునే వారే కరువయ్యారు. ఒక్కో ట్రాక్టర్ మట్టిని 3 వేల నుంచి 5 వేల వరకు, పునాదిరాయిని 10 వేల నుంచి 15 వేల వరకు అమ్మకాలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. అంతేకాకుండా గుట్టపై ఉన్న చెట్లను కూడా నరికి తవ్వకాలు జరుపుతూ పర్యావరణ పరిరక్షణకు తూట్లు పొడుస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్లను నరక వద్దని ఒక దిక్కు అధికారులు చెబుతున్న మాఫియా ముఠా మాత్రం ఇదేమి లెక్క చేయకుండా చెట్లను నరికి వేస్తూ గుట్ట సంపదను దర్జాగా కొల్లగొడుతున్నారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వెనక పలు అనుమానాలకు తావిస్తుందని ప్రజలు బహిరంగంగా పేర్కొనడం గమనార్హం.







## మండల వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**జూలూరుపాడు, సెప్టెంబర్ 17, (మహా):** రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థల కార్యాలయాలలో బుధవారం అధికారులు ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి జనగణమన గీతాన్ని ఆలపించి వందనం చేశారు. మండల అభివృద్ధి కార్యాలయం లో ఎంపీడీవో తాళ్లూరి రవి, రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఫారెస్ట్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు లు జెండాను ఎగురవేయగా, గ్రామ పంచాయితీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో ప్రజాపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం. యర్రయ్య ఆయా కార్యాలయాలలో జెండా ను ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యాలయాలలో కార్యదర్శులు కార్యక్రమం ను నిర్వహించారు. పైనంపల్లి సోసైటీలో చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు, నాచేపల్లి సొసైటీఓ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ లు జెండాలను ఎగురవేశారు. సుర్దేపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడియాల శ్రీనివాసరావు, గరిడేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు...ఆయా కార్యాలయాలలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లాడలో తెలంగాణ విమోచన దినోత్సవం



**తల్లాడ, మహా:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బుధవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు జెండాను ఆవిష్కరించారు. తొలుత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, ఫలాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ప్రభుత్వ వైద్యులు మౌనిక, ప్రత్యూష, సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య చేతులమీదగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం పాటు ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో మూడుసార్లు ప్రధానిగా విజయం సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాయల్ రమేష్, మండల కార్యదర్శులు చల్లా నరేష్, తమ్మిశెట్టి కృష్ణ, మండల ఉపాధ్యక్షులు గొల్లమందల నరేష్, యువమోర్చా నాయకులు కటికి నరసింహారావు, ఆర్టీసీ ఇండియన్ నాయకులు పాల్గొన్నారు.

## సీపీఎం నాయకురాలు రాజమ్మ మృతి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 మహా :** మండల కేంద్రం కు చెందిన సీపీఎం నాయకురాలు...ఐద్వా ప్రతినిధి గోళ్ల రాజమ్మ (68) బుధవారం మృతి చెందింది. ఇటీవల అనారోగ్యంతో భాధపడుతున్నారు. ఆమెకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆమె మృతదేహం ను పలువురు సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఇటు పార్టీ, ఐద్వా అభివృద్ధి కోసం పని చేశారని పేర్కొన్నారు. మృతదేహం ను సందర్శించిన వారిలో సీపీఎం కేంద్ర కమిటి సభ్యులు తమ్మినేని వీరభద్రం, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి బండి రమేష్, మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి. సిరికొండ ఉమామహేశ్వరీ. వివిధ పార్టీల నాయకులు రాయపూడి నవీన్, దగ్గుల అంజిరెడ్డి, కొత్తా రమేష్, గూడవల్లి రాంబ్రహ్మం, కడియాల నరేష్, కూచుపూడి శ్రీదేవి, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు అత్తులూరి హనుమంతరావు, పెంటమళ్ల కోటయ్య, మల్లేబోయిన ఉపేందర్, గంజికుంట్ల వెంకన్న, వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# అగ్రరాజ్యంలో ఆర్యవర్తీయుల అపూర్వ కలయిక

- "క్యాసినో"లో కలర్ ఫుల్ గా యూసిపిఎస్ స్వర్ణోత్సవ వేడుకలు
- హాజరైన 300 మంది ప్రవాస భారతీయులు
- చీఫ్ గెస్ట్ గా ఉపకులపతి ఆచార్య ప్రతాప్ రెడ్డి
- పండుగలా కే.యూ గోల్డెన్ జూబ్లీ వేడుకలు





**తల్లాడ, మహా:** కష్ట,సుఖాల నడుమ సాగుతున్న ఈ జీవన పోరాటంలో విద్య,ఉద్యోగం, పెళ్లి,పిల్లలు, బాధ్యతలతో మునిగితేలుతూ ఉరుకులు,పరుగుల మధ్య కొట్టుమిట్టాడుతున్న జీవితాలు రెండు రోజులపాటు మిత్రులతో, గురువులతో కలిసి నిన్నటి అనుభవాలను నెమరు వేసుకొని రేపటి పాఠాలను నేర్చుకొని పాత జ్ఞాపకాలతో మనది కానీ దేశంలో మనవాళ్లంతా ఏకమై సందడి చేసి పండుగ వాతావరణాన్ని తలపించిన ఘటన అగ్రరాజ్యమైన అమెరికాలో చోటుచేసుకుంది. కాకతీయ విశ్వవిద్యాలయ ప్రస్థానం 50 ఏళ్ల మైలురాయి చేరుకున్న సందర్భంగా అమెరికాలో ప్రవాస భారతీయు లు ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహిం చారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో భాగమై న వరంగల్ లోని విశ్వవిద్యాలయ కళాశాల ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో 1976-2025 వరకు అండర్ గ్రాడ్యుయేట్,పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను పూర్తిచేసి అమెరికాలో వివిధ రంగాలలో స్థిరపడిన సుమారు 335 మంది ప్రవాస భారతీయులు కలిసి అట్లాంటిక్ సిటీలోని క్యాసినో లో గల బోగట్ట హొటల్లో యూసిపిఎస్ స్వర్ణోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ స్వర్ణోత్సవ వేడుకల ఏర్పాటును డాక్టర్ సాంబారెడ్డి, పరుచూరి శ్రీనివాస్,తమర విజయ్, యన్నం శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షిం చగా, ముందుగా పారుపల్లి నేహా అమెరికా జాతీయ గీతాన్ని ఆలపించగా,మన దేశ జాతీయ గీతాన్ని గద్దం ప్రమీల ఆలపించి దేశంపై తమకున్న ప్రేమను చాటుకున్నారు. అనంతరం ఒకరినొకరు తమ యోగక్షేమా లను, వ్యాపారస్థితిగతులను చర్చిం చుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా కేయూ ఉపకులపతి ఆచార్య దర్శనప్రతాపరెడ్డి,కే యూ రిజిస్టర్ ప్రొ"వి. రామచంద్రంలు హాజరై తమ యొక్క అనుభవాలను ప్రవాస భారతీయులతో పంచు కొని తమ విలువైన సందేశాన్ని అందించారు. ఈ వేడుకకు అమెరికాలో స్థిరపడిన భారతీయులతో పాటు,కెనడా, యునైటెడ్ కింగ్డమ్ నుండి కూడా అలనాటి కేయూ విద్యార్థులు పాల్గొన్నారు. వరంగల్ వీడిన తర్వాత తమ సొంత కుటుంబ వ్యవహారంలా ప్రతి ఒక్కరు భావించి తన సమయాన్ని కేటాయించి కార్యక్రమానికి హాజరైనందుకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పరిసరాల శుభ్రతపై దృష్టి పెట్టాలి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** పరిసరాల పరిశుభ్రతపై ప్రతి కుటుంబం దృష్టి పెట్టి ఆరోగ్యంగా ఉండే విధంగా చూసుకోవాలని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్ సూర్యనారాయణ అన్నారు. బుధవారం సింగరేణిలో "స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రం చేయుటలో ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. సింగరేణి చైర్మన్ ఎన్.బలరామ్ 20,000 మొక్కలను పైగా నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నారని ఆయనను ఆదర్శంగా తీసుకొని మనమందరం కూడా మొక్కలను నాటాలని తెలిపారు. అనంతరం అడిషనల్ మేనేజర్ (ఎన్విరాన్మెంట్) ఏ.భాస్కర్ రావు సింగరేణి ప్రధాన కార్యాలయము, ప్రధాన ఆసుపత్రిలోని అధికారులు, డాక్టర్లు ఉద్యోగులతో స్వచ్చతా హి సేవ ప్రతిజ్ఞను చేయించారు. జిఎం(హెచ్ఆర్డి) నోడల్ ఆఫీసర్ టి.వెంకట రామ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(ఈ అండ్ ఎం)ఎం.తిరుమలరావు, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మిపతి గౌడ్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి)బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబరరావుతో పాటు జిఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, జిఎం(సివిల్)డి.వెంకటేశ్వర్లు, జిఎం(ఈఈ సెల్) ఏ.జే.మురళీధర రావు, కార్పొరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు అధికారులు, డాక్టర్లు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



**సత్తుపల్లి,సెప్టెంబర్17: మహా:** సత్తుపల్లి మార్కెట్ కమిటీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ నిజం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరులకు నివాళులు అర్పించారు. అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సెక్రటరీ, సిబ్బంది పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ఏకలవ్య పాఠశాలల అభివృద్ధికి కృషి

## విద్య వైద్యంపై ప్రధాన ఫోకస్.. మంత్రి తుమ్మల నాగేశ్వరావు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యా వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని దీనిలో భాగంగా ఏకలవ్య పాఠశాలల అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు. ములకలపల్లి మండలం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని బుధవారం తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆరోగ్య కేంద్రంలోని రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన మహిళలతో కోయ భాషలో మాట్లాడుతూ ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను వినియోగించుకొని మహిళలు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలకు విద్య అత్యంత ముఖ్యమని ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని వాటిని వినియోగించుకొని అభివృద్ధి సాధించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 23 ఏకలవ్య పాఠశాలలు ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజన విద్యాభివృద్ధి కోసం 8 పాఠశాలలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు హెల్త్ కార్డులు అందజేసి ఆరోగ్య వివరాలు నమోదు చేసే విధానాన్ని అమలు చేయడం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచనలో భాగమని పేర్కొన్నారు. విద్య వైద్యం పారిశ్రామిక రంగాల అభివృద్ధికి రహదారులు కీలకమని జిల్లాలో రహదారి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. మూకమామిడి ప్రాజెక్టు సమయంలో పది ఎకరాలు కేటాయించడం ద్వారా ఈ పాఠశాల ఏర్పాటు సాధ్యమైందని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, క్రీడా సామాగ్రి అందించి వారిని అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జిల్లా ఖ్యాతి పెంచే విధంగా దేశంలోనే మొట్టమొదటి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపించామని దీని ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఏకలవ్యుడి ఏకాగ్రత, పట్టుదలను ఆదర్శంగా తీసుకుని ఈ పాఠశాల దేశానికి మోడల్‌గా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ ఫోరం కార్యదర్శిగా దోమ ఆనంద్ ఎంపిక

**సత్తుపల్లి,సెప్టెంబర్17:మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మన్ ఫోరం నిర్వహించిన ఎన్నికలలో సత్తుపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సత్తుపల్లికి అరుదైన గౌరవం దక్కినందుకు తోటి మార్కెట్ కమిటీ చైర్మన్ లు కమిటీ సిబ్బంది దోమ ఆనంద్ కు శుభాకాంక్షలు తెలిపారు.



## రావినూతలలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం





**బోనకల్ మహా:** 17 సెప్టెంబర్ 2025 తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం రావినూతల గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ముదుంగా రైతు వేదిక నందు,తరువాత గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ప్రత్యేక అధికారి వసంత్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయులను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు వెంకటేశ్వర్లు, మరియు రావినూతల గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, అధికారులు, గ్రామీణ వైద్యులు,యువత,తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్త ఇంట్లో కాఫీ తాగిన భట్టి





**చింతకాని, మహా:** చింతకాని మండలం నాగిలికొండ గ్రామంలో గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు ఇంట్లో కాఫీ తాగిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈ సందర్భంగా కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై గ్రామస్తులందరూ హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అద్భుతంగా జరుగుతున్నాయని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు, సిలిండర్ 500 రూపాయలకే గ్యాస్ సబ్సిడీ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా మహిళా డైరీ వంటివి నిరుపేదలకు ఒక వరంగా నిలిచాయని ప్రజలందరూ ముకుమ్మడిగా చెప్పారు. సంక్షేమ ఫలాలు చిట్టచివరి వ్యక్తి వరకు అందించడమే ప్రజా ప్రభుత్వం ముఖ్య లక్ష్యం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సకల జనుల శ్రేయస్సు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా మరొక్కసారి పునరుద్ఘాటించారు.

## గురుకులంలో పరిశుభ్రతపై దృష్టి సారించండి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 మహా:** గురుకులంలో పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదులను, డైనింగ్ హాలు, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. విద్యార్థుల వద్ద కు వెళ్లి వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం అందిస్తున్నారాఎ లేదా అని క్షేత్ర స్థాయిలో తెలుసుకున్నారు. శానిటేషన్ ఇంకా చేయాల్సి " ఉందని ఆదేశించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గురుకులంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు –కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన విద్య తో పాటు... నాణ్యమైన భోజనం ను అందించాలని అన్నారు. మెనూ ను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఇంట్లో ఉండే భావన ను గురుకులం కల్పించాలని పేర్కొన్నారు. గురుకులం లో శానిటేషన్ ను పూర్తి స్థాయిలో చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుధపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



**సత్తుపల్లి,సెప్టెంబర్ 17: మహా:** పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న బాలికల నర్సింగ్ కాలేజీలో ఏర్పాటుచేసిన ఆయుధ పూజకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ దంపతులు ముఖ్య అతిథులకు హాజరయ్యారు.అనంతరం మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్,ప్రభుత్వ వైద్యశాల ప్రధాన వైద్యులు, వైద్య సిబ్బంది, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదే చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలరాణి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు,కమల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరేంద్రుడి జన్మదిన వేడుకలు



**టేకులపల్లి - మహా :** భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం బోడు రోడ్ సెంటర్ లో జాతీయ జండా ఆవిష్కరణ, సులానగర్ లోని హెల్త్ సెంటర్ నందు పేషెంట్స్ లకు పండ్లు బ్రెడ్ పాకెట్స్ పంపిణి చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రముఖ పాఠశాల గ్రావిటి ప్రీమియర్ స్కూల్ గవర్నమెంటల్ హైస్కూల్ లలో మొక్కలు నాటడం తో పాటు కాలని తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో కేక్ కట్ చేసుకొని సంబురాలు జరుపుకొని, పిల్లలందరికీ నోటుబుక్స్, పెన్స్ , చాకొలేట్స్ పంపిణీ చేశారు. మరియు ఇల్లందు పటేల్ చౌక్ నందు శ్రీ సర్దార్ వల్లాబాయి పటేల్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది.

## సెప్టెంబర్ 17 ను అధికారికంగా విలీన దినోత్సవంగా ప్రకటించాలి



**మణుగూరు, మహా :** తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని బాపనగుంట గ్రామంలో కామ్రేడ్ నల్లమల్ల గిరిప్రసాద్ స్థూపం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఐ నేత పుల్లారెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వం అధికారికంగా సెప్టెంబర్ 17 ను విలీన దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ముందుగా స్థూపానికి పూలమాల వేసి అమరవీరులకు నివాళులర్పించి అనంతరం సిపిఐ పతాకాన్ని ఎగురవేశారు. నిజాం నవాబు, ఫ్యూడల్ ప్రభువుల అణచివేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో వేలాదిమంది ప్రాణత్యాగం చేశారని, వేల మంది అమరులయ్యారని గుర్తుచేశారు. రావి నారాయణరెడ్డి, మగ్దూమ్ మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ వంటి నేతలు రైతాంగ తిరుగుబాటుకు నాయకత్వం వహించారని తెలిపారు. భూస్వాముల గడీలు బద్దలుకొట్టి లక్షల ఎకరాల భూములను పేదలకు పంచడం కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో విశేషమని పేర్కొన్నారు.

## భరోసా లేని జీపీ కార్మికుల జీవితాలు



**కారేపల్లి, మహా :** గ్రామపంచాయతీ కార్మికుల జీవితాలు ప్రభుత్వ భరోసా కు నోచుకోవటం లేదని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా మహాసభ బుధవారం కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ ప్రాణాలు పణంగా పెట్టి పంచాయతీ కార్మికులు ప్రజలకు ఆరోగ్య రక్షకులుగా పని చేస్తున్నారన్నారు. 1981 నుండి పంచాయతీ కార్మికులుగా పని చేస్తున్నా నేటికి పర్మినెంట్ కాని పరిస్థితి ఉందన్నారు. జీపి వర్కర్లను కనీసం కార్మికులుగా గుర్తించటం లేదని, ఈఎస్ఐ, పీఎఫ్, భీమా వంటి సౌకర్యాలు కల్పించకుండా పని చేయిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్, బండ్ల అప్పిరెడ్డి, జిల్లా అధ్యక్షకార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కే.నాగరాజు, పెరుమళ్ల మోహన్‌రావు, నాయకులు కే.నరేంద్ర, బషీరుద్దీన్, ఎస్‌కె. హుస్సెన్, ఎస్.నాగేశ్వరరావు, కొండబోయిన నాగేశ్వరరావు, వజ్జా రామారావు పాల్గొన్నారు.

## ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

- కమలాపురంలో ఉద్రిక్తత..
- టీజీఎండిసీ, రెవెన్యూ మీడియాపై యువత చిందులు..
- జోక్యం చేసుకున్న పోలీసులు..



**మణుగూరు, మహా:** మణుగూరు మండల పరిధిలోనే కమలాపురం గ్రామంలో గ్రామస్తులు ఇసుక లారీలను బుధవారం అడ్డుకున్నారు. అధిక లోడు, అత్యధిక వేగం కారణంగా రోడ్లు వినియో గానికి ఉపయోగపడకపోగా దుమ్ముధూలితో అనారోగ్యం పాలవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక లారీల డ్రైవర్లు ఇష్టారాజ్యంగా లారీలను నడుపుతూ పలు ప్రమాదాలకు కారణమవుతున్నారని మంగళవారం విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న సంఘటన ఉదాహరణ అంటూ మండిపడ్డారు. ఈ క్రమంలో అటు లారీ డ్రైవర్లు, ఇసుక ర్యాంపు నిర్వాహకుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అక్కడికి చేరుకున్న టీజీఎండిసి ప్రాజెక్ట్ అధికారిని రెవెన్యూ సిబ్బంది ఆందోళనకారులతో మాట్లాడేందుకు ప్రయత్నించగా అధికారులపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆందోళనను కవర్ చేసేందుకు వెళ్లిన మీడియాపై కూడా మండిపడ్డారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో సీఐ నాగబాబు సిబ్బందితో కలిసి ఆందోళన జరుగుతున్న ప్రాంతానికి వెళ్లారు. ఆందోళనకారులతో మాట్లాడి వివాదాన్ని సద్దుమణి చేందుకు ప్రయత్నించగా గ్రామస్తులు ససేమిరా అంటూ వ్యతిరేకించారు. ఒకానొక సమయంలో పోలీసులపై కూడా గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సిఐ నాగబాబు ఇటువంటి చర్యలు చట్టవ్యతిరేకమని ఆందోళనను విరమించుకోకపోతే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీంతో వివాదం కొంత సద్దుమణిగింది.

# మురుగు నీరు బారిన మణుగూరు







**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని సమితి సింగారం, రాజీవ్ గాంధీ నగర్, సుందరయ్య నగర్ తదితర ప్రాంతాల్లో వర్షపు నీరు, మురుగు నీరు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొద్దిపాటి వర్షాలకు సైతం వీధులు నీట మునిగిపోవడం, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, ఖాళీ స్థలాలు చెత్తతో నిండి పోవడం కారణంగా దోమలు విపరీత పెరుగడమే కాకుండా వ్యాధులను వ్యాప్తి ముప్పు పెరుగుతోందని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యం వహించడంతో పాటు పాలకులు పట్టించుకోకపోవడమే ఈ పరిస్థితికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. మణుగూరు మండల పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో గత తహసీల్దార్ స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూములతో పాటు ఇతర ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు ప్రస్తుతం అడ్డగోలుగా చేపడుతున్న అక్రమ తాత్కాలిక నిర్మాణాలు కూడా మురుగు నీటి నిల్వలకు దోహదపడుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. భూముల రికార్డులు ఉన్నప్పటికీ అధికారుల బదిలీల సాకుతో ప్రైవేటు భూములుగా మారిపోతున్నాయన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తుండగా... ఆ భూములను కాపాడుకునే క్రమంలో చేపట్టే తాత్కాలిక నిర్మాణాలకు రాజకీయ నేతల సహకారం, వారి అవకాశవాదం మరింత పెంచుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫలితంగా వర్షపు నీరు, మురుగునీరు సాఫీగా సాగే మార్గాలు మూసుకుపోయి ప్రాంతం మొత్తం చెత్తమయమై ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

**- రేణుక అక్షర మహిళా మండలి డిమాండ్..**

ఖాళీ స్థలాల్లో నిలిచిన మురుగు నీటిని తక్షణం తరలించాలని, కాల్వలను శుభ్రపరచి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని, ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను కట్టడి చేసి ప్రభుత్వ భూముల్లో మురుగు గుంటలను నివారించాలని రేణుక అక్షర మహిళా మండలి డిమాండ్ చేసింది. బుధవారం వారు ఆయా ప్రాంతాలను సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రజలు రోగాల బారిన పడకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు పూనం సరోజ, మహిళా సీనియర్ నాయకులు ఎండీ షబానా, కోరి శ్యామల, బొడ్డు సౌజన్య, రెడ్డిబోయిన రేణుక, నాంపల్లి రమణ, దేరంగుల సుజత, కన్నాపురం వసంత, దాకూరి సౌజన్య, కన్నాపురం శైలజ, బడిశా పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం



**మణుగూరు, మహా :** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో బుధవారం జిఎం కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జయం దుర్గం రాంచందర్ మాట్లాడారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంతోమంది అమరుల త్యాగ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో బంగారు తెలంగాణ సాధనకు సింగరేణి సంస్థ క్రియాశీలక పాత్ర పోషిస్తుందన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి కార్మికులు అధికారులు కార్మిక సంఘాల నాయకులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి ఉత్పాత్తతలతో పాటు సహకరిస్తున్న సమీప గ్రామాల ప్రజల మౌలిక వసతులు, ఇతర సేవ కార్యక్రమాలు చేపడుతూ తన సామాజిక బాధ్యతను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ శ్రీనివాస్, రక్షణ అధికారి వెంకట రామారావు, ఎస్ ఓ టు జి ఎం శ్రీనివాస చారి, డిజిఎం పర్సనల్ ఎస్ రమేష్, యూనియన్ నాయకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర విమోచన వేడుకల అనంతరం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించే స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని జయం ప్రారంభించారు. ఇందులో భాగంగా కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు పిచ్చి మొక్కలను చెత్తాచెదారాన్ని తొలగించారు. పని ప్రదేశాలలో కార్యాలయాల ఆవరణలో పరిశుభ్రత ఎల్లప్పుడూ నెలకొని ఉండేలా అధికారులు, కార్మికులు సిబ్బంది, చూడాలని అన్నారు.

## గుండెపోటుతో రైల్వే కాంట్రాక్టర్ మృతి



**కారేపల్లి, మహా:** గుండెపోటుతో రైల్వే సబ్ కాంట్రాక్టర్ కారేపల్లి మండలం భాగ్యనగరతండాకు చెందిన గుగులోత్ వెంకట్రావు (52) మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృత దేహాన్ని బుధవారం వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ సందర్శించి నివాళ్లు అర్పించారు. మృతుడి భార్య, కుమారులు అనిల్, బబ్లూ లకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జెడ్పిటీసీ వాంకుడోత్ జగన్ నాయక్, సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, డైరెక్టర్ బాణోత్ హిరాలాల్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్, ఏఎంసి మాజీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, నాయకులు అజ్మీర వీరన్న, బాణోత్ రాందాస్, భూక్య కిషన్, భూక్య మోతీలాల్, జర్పుల ప్రసాద్, హరిదాస్, వాంకుడోత్ విజయ్, భూక్య రాంకిషోర్ పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# దొంగల కలకలం

జూలూరుపాడు, సెప్టెంబర్ 17, (మహా): మండలంలో దొంగలు మంగళవారం రాత్రి వేరు వేరు గ్రామాలలో చోరీకి పాల్పడిన సంఘటన వెలుగులోకి రావడంతో కలకలం మొదలయ్యింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి మాచినేని పేట గ్రామానికి చెందిన బిరెల్ల సుధాకర్ అనే వ్యక్తి ఇంట్లో ఎవరూ లేనిది గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి తలుపు పగలగొట్టి ఇంట్లో ఉన్న సుమారు నాలుగు తులాల బంగారు వస్తువులతోపాటు, 50 వేల రూపాయల నగదును అపహరించినట్లు తెలిపారు. అదే విధంగా నర్సాపురం ప్రధాన సెంటర్లో నీ బేతాలపాడు గ్రామానికి చెందిన బాలాజీ పైపుల దుకాణం సెటర్ తాళాలు పగలగొట్టి గల్లాలో ఉన్న 35 వేల రూపాయల క్యాష్ తోపాటు, సుమారు 23 వేల విలువగల డ్రిప్పు పైపు బెండిళ్ళు అపహరణకు గురైనట్లు తెలిపారు. బాధితులు బుధవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఎస్సై బి రవి తన సిబ్బందితో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రవి మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొద్ది రోజుల క్రితమే వివిధ షాపుల



యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరూ షాపుల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించామన్నారు. తద్వారా ఇలాంటి చోరీలను చాలావరకు అరికట్ట వచ్చునని తెలిపారు. కానీ చాలామంది నిర్లక్ష్యం వహించడం వలనే దొంగలకు అవకాశం దొరుకుతుందని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది కాపలాదారులతో సమానమని ఆయన అన్నారు. ఇకనైనా చోరీల నివారణకు వ్యాపారస్తులందరూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

# డిజిటల్ విద్యా విధానంలో విద్యార్థులు సులభంగా నేర్చుకోవచ్చు



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా: డిజిటల్ విద్యా విధానంలో విద్యార్థులు సులభంగా నేర్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. బుధవారం జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో జిల్లాలోని 8 ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, భవిత సెంటర్ ల ఐ ఈ ఆర్ పి లకు సి ఎస్ ఆర్ పథకం కింద భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ హైదరాబాద్ వారు ప్రొజెక్టర్(డిజిటల్ బోధనా పరికరాల)ను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిఎస్ఆర్ లో భాగంగా భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వారు ప్రత్యేకంగా భద్రాద్రి జిల్లాలో 25 లక్షల రూపాయలు విలువ చేసే బోధనా పరికరాలను ఇచ్చినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ పరికరాలను సంబంధిత పాఠశాలల వారు విద్యార్థులకు ఉపయోగపడేలా బోధనలో సద్వినియోగ పరుచుకోవాలని ప్రధానోపాధ్యా యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, సైదులు, నాగరాజశేఖర్, భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, బిఈఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కారేపల్లి సొసైటీలో ప్రజాపాలన దినోత్సవం



కారేపల్లి, మహా : ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం కారేపల్లి సొసైటీలో నిర్వహించారు. సొసైటీ ఆవరణంలో జాతీయ జెండాను సొసైటీ ఛైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మరిన్ని సేవలు అందించటానికి సొసైటీ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీవో) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాని ద్వారా రైతులకు కావల్సిన పనిముట్లు అందుబాటులో ఉంచటం జరుగుతుందన్నారు. దీనిలో రైతులు రూ.2వేలు వాటాధనం చెల్లించి సభ్యులు చేరవచ్చన్నారు. సభ్యుల వాటాధనంకు సమానంగా కేంద్ర ప్రభుత్వం గ్రాంటు మంజూరు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి బల్లు హనుమంతరావు, డైరక్టర్లు మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, మధ్యాహ్నపు శ్రీనివాస్ స్టాఫ్ అసిస్టెంట్లు ఉండం సాంబశివరావు, దమ్మాలపాటి నాగేశ్వరరావు, ముండ్ల సురేష్, యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# బొగ్గు ముఠా కార్మికులు ఐక్యంగా ముందుకు సాగాలి

మణుగూరు, మహా: బొగ్గు ముఠా కార్మికులు ఐక్యతతో ముందుకు సాగాలని, వారికి అండగా సిపిఐ పార్టీ నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. బుధవారం నాడు రాజబల్లి గారి భవన్లో జరిగిన బొగ్గు ముఠా 11వ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. సభకు శ్రీకాకుళం వీరమల్లు అధ్యక్షత వహించగా, ముందుగా పార్టీ జెండాను సరెడ్డి పుల్లారెడ్డి ఎగురవేశారు. అనంతరం సభలో మాట్లాడుతూ బొగ్గు ముఠా కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా లోడింగ్, అన్‌లోడింగ్ పనుల్లో కష్టాలు పడుతూ బ్రతుకుతెరువు కోసం పోరాడుతున్నారని, వారి సమస్యలకు ఏఐటీయూసీ ఎల్లప్పుడూ అండగా నిలిచిందని గుర్తుచేశారు. సిపిఐ పార్టీతో పాటు ఏఐటీయూసీ భవిష్యత్తులో కూడా కార్మికుల కోసం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలు అగకుండా అందిస్తున్నాం

నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 మహా: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకున్నా అభివృద్ధి ఎక్కడా ఆగకుండా చేస్తున్నట్లు తెలిపారు. 21 నెలలో అనేక సంక్షేమ పథకాలు చేసి నిరూపించామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసినట్లు తెలిపారు. ఉచిత విద్యుత్, రూ.500 లకు గ్యాస్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ నియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇంకా అర్హత కలిగిన వారికి మూడు విడతలుగా ఇందిరమ్మ ఇళ్ల ను అందిస్తామని అన్నారు. ఎన్నికల సమయంలో మీరు దీవించిన ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. నిరుపేదలకు సన్న బియ్యం ను అందిస్తున్నట్లు తెలిపారు. లక్షలాది మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. 11 లక్షల కార్డులు కొత్తగా.. అందించగా.. మరో 15 లక్షల కార్డులలో మార్పులు, చేర్పులు చేసినట్లు . తెలిపారు. మండలం లోని మోటాపురం, రాజేశ్వరపురం, కొత్తకొత్తూరు, బైరవునిపల్లి గ్రామాలలో అంతర్గత రహదారులకు శంకుస్థాపన చేశారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, వల్లాల రాధాకృష్ణ, రావెళ్ల కృష్ణారావు, జెర్రిపోతుల అంజిని, కుక్కల హనుమంతరావు, వెంకన్న, నాగేశ్వరరావు, కడియాల నరేష్, గుండా బ్రహ్మం., కొమ్మినేని విజయ్బాబు, కొచ్చేర్ల శ్రీనివాసరావు ,బెల్లం వాసు, మురళీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# మడెంపల్లిలో అధ్వనంగా అంతర్గతరహదారులు



కారేపల్లి, మహా : కారేపల్లి మండలం చిన్నమడెంపల్లి గ్రామపంచాయతీలో అంతర్గతరహదారులు అధ్వానంగా ఉన్నాయని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం చిన్నమడెంపల్లి పంచాయతీ, పెద్దమడెంపల్లిలో సమస్యలపై సర్వే నిర్వహించారు. ప్రధాన రహదారి తప్ప మిగతా రహదారులపై నడవలేని పరిస్థితి ఉంది. ప్రధాన రహదారి సీసీ రోడ్డు మూడునాళ్లకే బీటలు వారిపోయింది. రాత్రి సమయంలో వాహనదారులు రోడ్డు పగుళ్లలో చిక్కుకోని ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. ఈసందర్భంగా వజ్జా రామారావు మాట్లాడుతూ పంచాయతీలలో చిన్న పనులు చేయటానికి కూడా నిధులు లేక పారిశుధ్య పనులు ఆగిపోయాయన్నారు. దీంతో రహదారులపై నీళ్లు నిలిచి దోమలకు నిలయాలుగా మారాయన్నారు. ప్రభుత్వం స్పందించి పంచాయతీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎజ్జు రత్నం, ఎర్రమళ్ల రాజు, దార్ల జయరాజు, దేవరాజు, ఎజ్జు భూషణం, తాకూరి రమేష్, ఎజ్జు పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం

నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 మహా: ప్రధాని నరేంద్ర మోడీ గడిచిన 11 సంవత్సరాలుగా భారతదేశ ప్రధానిగా ప్రపంచంలోనే అత్యున్నతమైన గ్లోబల్ లీడర్ గా పేరు సంపాదించి భారత దేశ కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని నేలకొండపల్లి మండల కేంద్రంలో ఆలయంలో మోడీ పేరు మీద అర్చన మరియు పూజా కార్యక్రమాలు నిర్వహించిన బిజెపి నాయకులు ఘనంగా నరేంద్రుడి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సెంటర్లో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పగ్గి సుధాకర్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, జన్మదిన శుభకాంక్షలు తెలపడం ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, దుర్గారావు, గల చక్రపాణి, రామకృష్ణ, మోహినుద్దీన్, కందబోయిన వెంకటరమణ, మల్లికార్జున రావు పాల్గొన్నారు.

# గేటురేలకాయలపల్లి పోడు భూమిలో పత్తి ధ్వంసం

కారేపల్లి, మహా : కారేపల్లి మండలంలో గేటురేలకాయలపల్లి సమీపంలో ధర్మసోత్ సూర్యంకు చెందిన పోడు భూమిలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పత్తి పంటను ధ్వంసం చేశారు. ధర్మసోత్ సూర్యం పోడు భూమి రెండు ఎకరాలలో పత్తిపంటను సాగు చేశాడు. పత్తి పంట పూతకాతకు వచ్చింది. ఈక్రమంలో సూర్యం బుధవారం పోడు భూమి వెళ్ళి చూడగా పత్తి చేను పీకివేసి ఉండటంతో రైతు ఆందోళన చెందాడు. పంటకు రూ. వేలాది పెట్టుబడి పెట్టి కాతకు వస్తున్న దశలో పత్తిని పీకివేయటంతో రైతుకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది.